# మనసు మూగదే కాని...

**నా పాదాలు అతి నేర్పుగా నర్తిస్తున్నాయి.**

**భూమిని తాకీ తాకనట్లుగా అతి లాఘవంగా విన్యాసాలు చేస్తున్నట్లుగా కదులుతున్నాయి.**

"నాట్యం చాలామంది చేస్తారు. కాని.... చాలా కొద్దిమంది మాత్రం ఆ కళలో లీనమై నాట్యం చేయడానికే వీళ్ళు పుట్టేరా అని భ్రమింపచేస్తారు. కుమారి శోభని చూస్తే ఆమె నాట్యకళకే శోభని చేకూర్చడానికి, పరిక్రొత్త వన్నెలు చేకూర్చడానికి పుట్టిందనిపిస్తోంది. కుమారి శోభ కూచిపూడి నాట్యకళకే శోభ! మన ఆంధ్ర దేశానికే శోభ!"

ఇవి అనేక సభల్లో పెద్దలు నన్ను సన్మానిస్తూ నా గురించి చెప్పిన మాటలు.

"నువ్వు ముద్రలు పడితే ఎంత ముద్దనిపిస్తుందో! ఏదో తమాషాగా డాన్సు నేర్చుకుంటున్నావనుకున్నామే గాని.... ఆ విద్యలో ఇంత బాగా రాణిస్తావని అనుకోలేదు సుమీ!"

చాలా దగ్గరయిన నా స్నేహితురాళ్ళు నా నాట్యం చూసి ఆనందంతో అన్న ప్రశంసా వాక్యాలు.

"ఏదో డాన్సు నేర్చుకుంటానంటే సరే నన్నాను కాని.... ఇదిలా పూర్తిగా మరో లోకం లేనట్లుగా ఇరవై నాలుగ్గంటలూ అందులోనే లీనమైపోతుందని అనుకోలేదు!" స్నేహితురాళ్ళతో, బంధువులతో అమ్మ ఏదో బాధపడుతున్నట్లుగా చెప్పినా అందులో గర్వమే కనిపించేది నాకు.

"మామూలుగా పెళ్ళి చేసుకొని పిల్లల్ని కనమని ఎలా చెప్పనయ్యా! అదిప్పుడు అంతర్జాతీయ ప్రఖ్యాతి సంపాదించిన గొప్ప డాన్సర్! ఈ సంవత్సరం ఇంటర్నేషనల్ అవార్డు కూడా రావొచ్చని చెబుతున్నారు. అవునూ! అమ్మాయి తయారుచేసి స్వయంగా తన బాచ్‌తో ప్రదర్శిస్తున్న రాధామాధవీయం చూశావా? మొన్న గవర్నరు చూసి ఎంత మెచ్చుకున్నారనుకున్నావ్! ఈసారి ప్రదర్శన ఉన్నప్పుడు కబురు చేస్తాను తప్పకుండా రా!" నాన్నగారు తనకు కావల్సిన వాళ్ళతో నా గురించి వెల్లడించే అభిప్రాయాలవి!

పై ప్రశంసల వెనుక పదిహేనేళ్ళ నా నిర్విరామ కృషి, పట్టుదల వున్నాయి. తపస్సు చేసినట్లు మిగతా ప్రపంచాన్ని మరచిపోయి పూర్తి ఏకాగ్రతతో ఆ విద్యలో లీనమై ఒక ప్రత్యేక స్థానాన్ని అందుకున్నాను నేను! అందుకు నాకెప్పుడూ గర్వం లేదు. ఎంతో మంది నన్ను గుర్తించి పొగుడుతున్నారన్న ఆనందమూ లేదు. తోటి కళాకారిణులు ప్రశంసిస్తూనే అసూయపడుతున్నారనే బాధా లేదు! ఇట్టా ప్రపంచం పొగుడుతున్నా, తెగుడుతున్నా అసలది నాకెప్పుడూ పట్టదు. పట్టలేదు.

ఇప్పటికీ తెల్లవారుఝామునే లేచి ఒక క్రొత్త విద్యార్థినిలా గజ్జెలు కట్టుకుని ప్రాక్టీసు చేస్తున్న నన్ను చూసి మావాళ్లు అప్పుడప్పుడు "అబ్బా, ఇంకా ఏంటంత శ్రమ పడ్తావ్! దాదాపు దేశంలో వున్న అన్ని అవార్డులూ కొట్టేసేవ్! ఇంకా దేనికీ తాపత్రయం" అంటూ విసుక్కునేవారు. నేనా మాటల్ని లక్ష్య



పెద్దేదాన్ని కాదు.

ఆ రోజు అందరం కూర్చుని భోజనం చేస్తున్నాం. అప్పుడే నా చెల్లెలు ప్రభ తన భర్తతో కలిసి వచ్చింది. ఏదో పార్టీకి వెళ్ళి ఇటు వచ్చేరని మా చెల్లెలి మేకప్పే చెబుతోంది. ఎర్రని రంగు బుటా వున్న కంచి చీర. అదే రంగు స్లీవ్‌లెస్ జాకెట్టు. మాచింగ్ గాజులు, వత్తుగా కారుతున్నట్లు వేసిన లిప్‌స్టిక్ అసలే ఎర్రటి మనిషేమో కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. తను చాలా అందగత్తెనన్న ఓవర్ కాన్ఫిడెన్స్ కూడా బాగా వుంది.

వస్తూనే హడావుడిగా అమ్మని పిలుస్తూ "ఆ వెధవ పార్టీకి రానంటే బలవంతంగా లాక్కెళ్ళేరు. అబ్బ. అందరి చూపూ నా మీదే! తలనొప్పితో చస్తున్నాను. కాస్త దిష్టి తియ్యవూ!" అంది.

నాన్నగారు నా వైపు చూశారు.

నేను చిన్నగా నవ్వి భోజనం చెయ్యడంలో నిమగ్నమయ్యాను.

అధునాతనమైన తయారు. వెనుకబడిన ఆలోచనలూ పొంతనలేని విచిత్ర మనస్తత్వం ప్రభది.

"దిష్టి నీకు తగిలిందా, లేక నీ తయారుకా?" చిలిపిగా అడిగేడు తమ్ముడు సుధీర్.

కోపంగా మా వైపు చూసింది ప్రభ.

"ఎవరి నమ్మకాలు వాళ్ళవి! ఎప్పుడో ఒక రోజు వస్తుంది. దాన్ని ఆట పట్టిస్తారెందుకు?" అంటూ మమ్మల్ని విసుక్కుని ప్రభని తీసుకొని వంటగదిలోకి నడిచింది అమ్మ. ప్రభ అమ్మకి గారాల కూతురు.

ప్రభ కాళ్ళు కడుక్కుని పళ్ళు గునుస్తున్నట్లుగా అమ్మ వెనకాలే వచ్చి డైనింగ్ టేబుల్ దగ్గర కూర్చుంది.

"భోంచెయ్యి" అన్నాను పలకరింపుగా.

"ఇప్పుడేగా లంచ్ నుండి వచ్చింది" అన్నాడు సుధీర్.

"నేనేం తినలేదక్కడ! అందరూ నావంకే చూస్తుంటే ఏం తినాలి! ఇంకెప్పుడూ పార్టీలకి వెళ్ళకూడదు బాబూ!" అంది గ్లాసందుకుని మంచినీళ్ళు తాగుతూ.

సుధీర్ పొలమారినట్లు గట్టిగా దగ్గి మంచినీళ్ళు తాగేడు.

ప్రభ అనుమానంగా మా యిద్దరి వైపూ చూసింది.

"ఆయన నీతో మాట్లాడాలట!" ప్రభ నాన్నగారి వైపు తిరిగి అంది.

"మారుతీ డీలక్స్ బుక్ చేయాలా?" తమ్ముడు వెక్కిరించినట్లుగా అడిగేడు.

ప్రభ వాడివైపు తినేసేలా చూసి "అన్నీ నేను పుట్టింటి నుండే అడక్కు తీసుకెళ్తున్నట్లు!" అంది.

నాన్నగారు జోక్యం చేసుకొని "అడుక్కోవడం దేనికమ్మా! నేనే యిస్తాను. వాడి సొమ్మేం కాదులే బాధపడడానికి! ఇంతకీ దేని గురించి అల్లుడుగారు మాట్లాడేది?" అన్నారు.

ప్రభ కాస్సేపు మౌనంగా బల్లమీద గీతలు గీస్తూ "అక్కయ్య పెళ్ళి గురించి!" అంది మెల్లిగా.

కంచంలో చెయ్యి కడుక్కోబోతున్న నేను ఉలిక్కిపడ్డట్లుగా చూశాను.

"అవును నాన్నా! ఆయన ఫ్రెండొకతను వెస్ట్ జర్మనీలో రీసెర్చి చేస్తున్నాడట. అక్కయ్య ప్రోగ్రాం ఒకటి టి.వి.లో చూశాడట. మాటల మీద ఆయన వదినగారని తెలిసి ఇష్టమయితే పెళ్ళి చేసుకుంటానని కబురు చేశాడు. ప్రస్తుతం ఇండియాలోనే వున్నాడు. ఏ సంగతీ చెబితే పెళ్ళి చేసుకొని వెళ్ళిపోతాడు."

చాలా టూకీగా కాయగూరల బేరంకన్నా తేలిగ్గా చెప్పేసింది ప్రభ.

నేను మౌనంగా లేచి నా గదిలోకి వెళ్ళి బెడ్ మీద కూర్చున్నాను. వాళ్ళ మాటలు మాత్రం కొంత అస్పష్టంగా నా చెవిన పడుతూనే వున్నాయి.

"ఏం నాన్నా మాట్లాడవు?" ప్రభ రెట్టించినట్లు అడుగుతోంది.

"నీకు తెలియనట్లు అడుగుతావేంటమ్మా! అది ఒప్పుకుంటుందా? నాట్యమే దానికి సంసారం, సంతానం! దాని పెళ్ళి విషయంలో నేను జోక్యం చేసుకోదలచుకోలేదు."

ఆయన జవాబు నాకు ఆనందాన్ని కల్గించింది.

ఆయనంత సంస్కారంగా ఆలోచించి నాకు స్వేచ్ఛనివ్వకపోతే నేనింత గొప్ప ఆర్టిస్టుని కాగల్గేదాన్ని?

"మీరిలా మురిసిపోతున్నారు గాని, మా అత్తగారి తరపు బంధువులు ఎంత ఛీకొడుతున్నారో తెలుసా? ముప్పయ్యేళ్ళొచ్చి స్టేజి మీద తయ్యిమని గెంతుతోందని హేళన చేస్తుంటే సిగ్గుతో చస్తున్నాను" అంది ప్రభ ఆవేశపడుతున్నట్లుగా.

నాకు కోపం ముంచుకొచ్చింది.

వెంటనే బయటకొచ్చి దానికి జవాబు చెప్పాలనుకున్నాను. కాని, వెంటనే నన్ను నేను అదుపులో పెట్టుకున్నాను.

"ఒకడుగు బయటకేసి, ఒక పనిలో రాణించాలంటే మొదట విమర్శలే ఎదురవుతాయి. అందులో తమకి తెలిసిన వ్యక్తి పెరుగుదలని చాలామంది సహించలేరు. అందుకే ఏవో రంగులు అద్దుతుంటారు. ఆ రంగు మనది కానప్పుడు కోపం, ఆవేశం దేనికి? అని సరి

**మున్నెం శారద**

పెట్టుకున్నాను.

నా బదులు తమ్ముడు చెల్లికి బుద్ధి చెప్పడానికి ప్రయత్నించేడు.

"కళలు అబ్బాలన్నా, వాటిని చూసి హర్షించాలన్నా పూర్వ జన్మ సంస్కారం కావాలి! మీ వాళ్ళంతా నందికి బంధువులనుకుంటాను" అన్నాడు హేళనగా.

"చూశావామ్మా, మా అత్తగారి వాళ్ళని ఎద్దులతో జమకడుతున్నాడు. హాల్లోవున్న మా ఆయనకి వినిపిస్తే ఎంత గొడవ జరుగుతుంది?" అంది ప్రభ ఏడుపు గొంతుతో.

"దాని పెళ్ళి గురించి మీరంతా ఎందుకొట్టుకుంటారు! ఇంతకీ దాని జాతకం ఎలా వుందో! బయట లోకులనే మాటలు మీ నాన్నకి పడితేగా!" అమ్మ నిష్ఠూరం.

అంతరాల్లో ఆమెకి నా నాట్య ప్రదర్శనలు అయిష్టమే!

"నా మనసు నువ్వర్థంచేసుకోవు సుభద్రా! విత్తు మనమే నాటుతాం! చెట్టు మూడు పువ్వులు, ఆరుకాయలుగా ఎదుగుతుంటే, నీరు మనమే పోసి పాదిచేసి ఆనందపడ్తాం. కాని ఆ చెట్టే మనకి అందనంత ఎత్తు ఎదుగుతుందని గొడ్డలిపెట్టి నరగ్గలమా? దాన్ని చేసుకొనేవాడు దాని ప్రతిభ నర్థం చేసుకుని ప్రోత్సహించే వాడయితే శోభతో మాట్లాడుతాను."

"అసలు సంగతిచెప్పనేలేదు నాన్నా! అక్కడాన్స్ ప్రోగ్రామ్స్ మానేస్తేనే అతను చేసుకుంటానని చెప్పమన్నాడట!" ప్రభ జవాబు నాకు నవ్వు తెప్పించింది.

నేను మెల్లిగా బయటకొచ్చి "చాలాబాగుంది ప్రభా! ప్రపోజ్ చేసింది అతనే! కండిషన్స్ పెట్టింది అతనే! ఏ డాన్సుచూసి చేసుకుంటున్నాడో ఆ డాన్సు పెళ్ళికి తర్వాత మానేయాలన్న మాట! ఇక ఆ టాపిక్ మానెయ్యండి" అన్నాను శాంతంగా.

"అతనేం విచిత్రమైన కోరిక కోరలేదు. భార్య పదిమందిలో గెంతడం ఏ మగాడూ యిష్టపడడు!" ప్రభ రెట్టిస్తున్నట్లూ అంది.

అప్పుడే ప్రభ భర్త శేఖర్ లోపలికొచ్చేడు

"అవునండీ వదినగారూ! తనదైన మనిషి పదిమందికి ఆనందాన్ని పంచడాన్ని మగవాళ్ళు హర్షించలేరు. ఎన్నాళ్ళిలా ప్రోగ్రామ్ యిస్తారు? వచ్చిన మంచి అవకాశాన్ని పోగొట్టుకున్నందుకు తర్వాత మీరు బాధపడాల్సివస్తుంది" అన్నాడు నాకు చెప్పే ప్రయత్నం చేస్తూ-

# మనసు మూగదేకాని

వంటింటి సాహిత్యం.

వంటింటి రచనలు-

తెలుగు సాహిత్యంలో ఈ మాటలు చాలా కాలం వినిపించాయి. ఇవన్నీ ఆడవారి సాహిత్యాన్ని హేళన చేస్తూ వచ్చిన మాటలు.

తెలుగు రచయిత్రి కావేర్యపాటు కార్టూనిస్టులకి మంచి సబ్జెక్ట్‌గా మారింది.

మన సంఘంలో ఆడవారికి అనేకానేక పరిధులున్నాయి. అవి రచయిత్రులకికూడా వర్తిస్తాయి. పాశ్చాత్య దేశాల్లోవలె ఇక్కడ రచన వృత్తికాదు. కేవలం ప్రవృత్తి.

ముఖ్యంగా రచయిత్రులకి మగవారిలా దేశం తిరిగి ప్రాపంచిక విషయాల్ని, పలువుర మనస్తత్వాలని, మనుషుల్ని అర్థం చేసుకుని ఆకళింపు చేసుకునే అవకాశం తక్కువ. అందువల్ల రచయిత్రుల రచనల్లో ఊహాజనితమైన విషయాలు ఉండే అవకాశం మరింత ఎక్కువ.

ప్రపంచంలో ఎప్పుడూ ఏదీ రూల్‌కాదు. ఎక్సెప్షన్స్ ఎప్పుడూ ఉంటాయి.

గత తరంలో కళ్యాణ సుందరీ జగన్నాథ్ గారు, రంగనాయకమ్మగారు, వాసిరెడ్డి సీతాదేవిగారు కలకాలం నిలబడిపోయే కథ "ముత్యాలు - పగడాలు" రాసి తెలుగు సాహిత్యానికి సమర్పించారు.

తర్వాత తరంలో నిజ జీవితానికి దగ్గరగా ఉండే బహు చక్కని కథలు రాసిన రచయిత్రులలో శ్రీమతి మన్నెం శారద మొదటి వరుసలో నిలబడతారు.

ఆవిడ కథలు చదివితే ఆమెకి ప్రపంచం మీదఉన్న అవగాహన, సూక్ష్మ పరిశీలన, మనుషులమీద సానుభూతి స్పష్టంగా తెలుస్తాయి.

"మనసు మూగదే కాని"తో కథ చెప్పడంలో ఆమె తన ప్రజ్ఞాపాటవాల్ని మరోసారి నిరూపించుకున్నారు. ఈ కథలో శోభ చిన్నప్పుడు ఒక చిన్న విషయాన్ని నవల్‌గా తీసుకుని ప్రపంచంలో గుర్తింపబడాలని పట్టుదలగా కృషి చెయ్యడం చాలా చక్కగా చెప్పారు రచయిత్రి.

సెంటిమెంట్ లేకపోతే మానవ జీవితమే- లేదు- అన్న విషయం స్పష్టంగా వివరించారు.

కొన్ని దశాబ్దాలుగా రచయిత్రులు తెలుగు సాహిత్యాన్ని డామినేట్ చేశారు. రచయితలు కూడా ఆడవారి పేర్లతో రచనలు చేసే పరిస్థితి కూడా వచ్చింది.

గత దశాబ్దకాలంలో ఈ పరిస్థితి కాస్త మారింది. అయినా నేటి పురుషాధిక్య సాహిత్యంలో తన స్థానాన్ని వదిలి పెట్టకుండా విలువలతో ఏ మాత్రం రాజీపడకుండా ముందుకి సాగిపోతున్న శ్రీమతి శారద అభినందనీయులు.

ది వీక్ అనే పత్రిక "క్వీన్ ఆఫ్ ది గోల్డెన్ పెన్" అని శ్రీమతి శారదని అభినందించింది. ఆ అభినందన సముచితమని ఈ కథ చదివి మీరే ఒప్పుకుంటారు.

-[illegible]



నేను శేఖర్ వైపు ఆదోలా చూశాను.

తనదైన మనిషి పదిమందికి ఆనందాన్ని పంచకూడదట: మరి ఇలాగెందుకు భార్యని భుజాలేని బాడీలాంటి రవికతో బొడ్డుకింద చీర కట్టించి, రంగులు అద్ది పగటివేషగత్తెలా పార్టీలకు తిప్పుతున్నాడో? ఎవరి ఆనందం కోసం? నోటిదాకా వచ్చిన మాటల్ని గొంతులోనే అణచిపెట్టి గిరుక్కున వెనుతిరిగి నా గదిలోకెళ్ళిపోయేను.

"అవిడిష్టం. నెల రోజుల్లోపల ఏ సంగతి చెబితే ఆతనికి తెలియచేస్తాను" శేఖర్ భార్యని తీసుకొని వెళ్ళిపోతూ మరోసారి హెచ్చరించడం నా చెవులపడుతూనే వుంది.

❊ ❊ ❊

రాత్రి ఏ యామమవుతుందో తెలియదు. ఎంతకీ నిద్రపట్టక రాత్రి సుదీర్ఘమైన విసుగు కల్గిస్తోంది.

నాకు అన్ని బాధల్ని మరపించే మందు ఒకటే!

అది నాన్న!

మెల్లిగా గజ్జెలు తీసుకొని చప్పుడు కాకుండా మెట్లెక్కి పాగేను. చేతిలోని గజ్జెలు జారి ఘల్లున మోగేయి!

వెంటనే లైటు వెలిగింది.

హాల్లో నాన్నగారు నిలబడి నా వైపేచూస్తున్నారు.

నేను తప్పు చేసినట్లుగా తలదించుకున్నాను

నాన్నగారు గడియారం వైపు చూశారు. పది నిముషాలు తక్కువ రెండు.

"ఇప్పుడేం ప్రాక్టీసమ్మా! ఎటూకానివేళ!" అన్నారు మందలిస్తున్నట్టుగా.

"నిద్ర పట్టక...." అంటూ నణిగేను.

"నీ చెల్లెలి మాటలకి బాధపడుతున్నావా?" అన్నారు.

"అది కాదు నాన్నా!" అన్నాను.

ఆయన నవ్వి "నాకు తెలుసులేమ్మా! ఏదలో చనా లేకపోతే ఎందుకు నిద్ర పట్టదు? దాని సంగతి నీకు తెలుసుగా! నాలుక్కి తుమ్మముళ్లు పెట్టుకొని పుట్టింది!" అన్నారు.

నేనేం జవాబు చెప్పలేనట్లు చూశాను.

"పద, నాకూ నిద్రపట్టడంలేదు. ఇద్దరం పైనే మాట్లాడుకుందాం" ఆయన నాతోపాటు మేడమీదికి వచ్చేరు.

ఇద్దరం హాల్లో కూర్చున్నాం!

చల్లటి గాలి చెంపల్ని తాకుతోంది.

"మనిషిగా పుట్టినందుకు నిరంతరం కృషి చేసి ఏదైనా సాధించి విశిష్టంగా బ్రతకాలని ప్రయత్నిస్తారు కొందరు. దేనిమీదా ఆసక్తి లేకుండా, వేళకింత తిని గుంపులో గోవిందంగా బ్రతుకుతారు మరికొందరు. ఇక మూడో రకం వుంది. తమ కెలాంటి ప్రతిభ, తెలివి



మిగతా 33వ పేజీలో

10వ పేజీ తరువాయి

లేకపోయినా కట్టుకున్న చీరతోనో, పెట్టుకున్న నగతోనో విశిష్టంగా గుర్తింపబడాలని తపన పడ్తారు. నువ్వు మొదటి కోవకి చెందితే నీ చెల్లెలు మూడో వర్గానికి ప్రతినిధి. దాని మాటలకి మనసు పాడుచేసుకోకు" అన్నారు నాన్న.

"లేదు నాన్నా! ప్రభ సంగతి నాకు తెలుసు" అన్నాను.

"సరే ఆ సంగతి వదిలేద్దాం. పెళ్ళి గురించి నీ అభిప్రాయం?" అన్నారు సూటిగా నా వైపు చూస్తూ.

ఆయన ఆకస్మిక ప్రశ్నకి నేను తడబడినట్లు చూశాను.

"నువ్వు చిన్నపిల్లవి కావు. పెళ్ళి విశిష్టత గురించి, సంసార మాధుర్యం గురించి, కుటుంబంలో దొరికే రక్షణ గురించి చెప్పడానికి. ప్రపంచ ఖ్యాతిపొందిన ఒక ప్రముఖ కళాకారిణికి ఇలాంటి మామూలు సంగతులు చెప్పడం కాస్త ఎబ్బెట్టుగానే వుంటుంది. అలా అని పెళ్ళి చేసుకోకపోతే ఒక వయసులో నీ పరిస్థితి ఎలా వుంటుంది అని ఆలోచన కలిగినప్పుడు నాకు బాధగా వుంటుంది. నేను, మీ అమ్మ, చెల్లి, తమ్ముడు- ఇంత మంది వున్నా ఒక వయసు వచ్చేసరికి భార్యాభర్తలే జీవితకాల స్నేహితులుగా మిగిలిపోతారు. ఆ అనుబంధమంత పటిష్టమైంది మరొకటి లేదు. అందుకే ఒకసారి ఈ విషయాన్ని సీరియస్‌గా ఆలోచించు. అందుకోసం రాజీపడమని మాత్రం చెప్పను. అసలు చిన్నతనం నుండి లేని ఆసక్తి ఒక్కసారే పదహారేళ్ళ వయసులో నీకు డాన్సు మీద ఎందుకు కల్గింది? సడన్‌గా మన జీవితం మరో మలుపు తిరగడానికి ఏదో ఒక ప్రేరణ వుండితీరాలి! అది నెరవేరినట్లేనా? లేక నాట్యోపాసనే నీ జీవితాశయమా? నువ్వనుకున్నది సాధించినట్లేనా? ఈ ప్రశ్న వేసుకొని జవాబు రాబట్టుకో. నువ్విష్టపడితే మంచి సంబంధం చూస్తాను."

నాన్న చెప్పవలసిందయిపోయినట్లుగా మెల్లిగా మెట్లుదిగి వెళ్ళిపోతుంటే ఆలోచిస్తూ నిలబడిపోయేను.

* * *

ఆ రోజు ప్రోగ్రాం అయిపోగానే టి.వి.కి ఇంటర్వ్యూ ఇస్తున్నాను!

వాళ్ళడుగుతున్న ప్రశ్నలకి తడుముకోకుండా జవాబులు చెబుతున్నాను.

"ఇంత క్విక్‌గా రిప్లయ్ ఇచ్చేవాళ్ళు చాలా అరుదు మేడం! ఇంత పేరు ప్రఖ్యాతులు సంపాదించిన మీరు చాలా భేషజంగా ప్రవర్తిస్తారనుకున్నాను" అందొకామె.

నేను నవ్వేను. "నిజాలు చెబుతున్నప్పుడు ఆలోచించి చెప్పాల్సిన అగత్యం రాదు" అన్నాను.

"థాంక్యూ! మాదో చిన్న చివరి ప్రశ్న! మీరు కళాకారిణి కావడానికి ప్రేరణ ఎవరు?"

నేను ఉలిక్కిపడ్డట్లు చూశాను.

"ఐ మీన్ ప్రేరణ ఏమిటని?" ఆమె నవ్వింది.

ఈసారి వెంటనే జవాబు తోచలేదు నాకు.

"సరిగ్గా చెప్పాలంటే.... ఏదైనా విశిష్టతగా బతకాలన్న తపన మాత్రమే నన్నింతదాన్ని చేసింది!"

"థాంక్స్!" వాళ్ళు వెళ్ళిపోయారు.

నిజానికి నేను చివరి ప్రశ్నకి సరయిన జవాబు ఇవ్వలేదు.

ఒక్కసారి నా కళ్ళలో ఆకారం మెదిలేదు.

"అమ్మా, నీ కోసం ఎవరో వచ్చేరు!" నాన్న ఒక అరవైయేళ్ళ వ్యక్తిని వెంటబెట్టుకుని లోనికొచ్చేరు.

నేను వినయంగా లేచి నిలబడ్డాను.

"నేను గుర్తున్నానమ్మా!" ఆయన నవ్వుతూ అడిగేరు.

నేను ఆయనవైపు దీక్షగా చూశాను.

బాగా పండిన తల, తెల్లని వస్త్రధారణ, నిర్మలమైన చిరునవ్వు, సూటైన చూపులు- అవును ఆయన శివశంకరం గారే!

"మీరా, మాష్టారూ!" అన్నాను విస్మయంగా చూస్తూ.

ఆయన కళ్ళలో సంతోషం మెరిసింది.

"ఈపాటికి మమ్మల్ని మరచిపోయి ఉంటావనుకున్నానమ్మా!" అన్నారు మెరిసే కళ్ళతో.

"విద్యాభిక్ష పెట్టిన మిమ్మల్నెలా మరచిపోతాను సార్!" అన్నాను నవ్వుతూ.

"మీరు మాట్లాడుతుండండి. నేనిప్పుడే వస్తాను" నాన్న ఆయన్ని కూర్చోబెట్టి వెళ్ళిపోయేరు.

"నిన్ను చూస్తే చాలా సంతోషంగా వుంది. నువ్వింత గొప్ప కళాకారిణివవుతావని కలలో కూడా ఊహించలేదు. చదువుకునేటప్పుడు ఏవీ రాని దానిలో ఎంత సాదాగా వుండేదానివి!" అన్నారు.

నేను నవ్వేను.

"ఆ రాగిణి ఎస్.ఎల్.సి. వరకు బ్రహ్మాండంగా చదివిందా? ఏ డాక్టరో అవుతుందనుకుంటే పి.యు.సి. ఫెయిలయి పెళ్ళి చేసుకుంది. ఆ రాజు వాగ్ధాటి చూసి ఏ లెక్చరరో అవుతాడని ఆశిస్తే తీరా రెవిన్యూలో గుమస్తాగా జాయినయ్యేడు. ఆ బాచ్‌లో నువ్వే ఇంత గొప్పస్థాయి సంపాదించింది. అందుకే అంటారు- ఆల్ దట్ గ్లిట్టర్స్ ఈజ్ నాట్ గోల్డ్!"

ఆయన మాటలు నా చెవిన పడటంలేదు.


నా మనసులో మెదులుతున్నది ఒకే ఒక ప్రశ్న!



## ద్రౌపతివద్దన్న జూహీ

బి.ఆర్. చోప్రా ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న "మహాభారతం"లో ద్రౌపతిగా తనకొచ్చిన అవకాశాన్ని వదులుకొంది. ద్రౌపతిపాత్ర తన గ్లామర్‌కి ఇబ్బందికరమౌతుందని ఆమె ఉద్దేశం. రతి అగ్నిహోత్రి ద్రౌపతి పాత్రకు ప్రయత్నించినప్పటికీ, చివరికాపాత్ర మిస్ ఇండియా శిఖా స్వరూప్‌కి దక్కింది.

-వి



'భాస్కరం ఎక్కడున్నారు?' అడగాలని వుంది. అడిగితే మాస్టారు ఏమనుకుంటారో నని భయం.

"ముఖ్యంగా నిరీక్షణ పేరుతో నీవు చివరిగా చేసిన జావళి బ్రహ్మాండంగా వుంది. ఆ నాట్యంలో నీ అభినయం, చూపులు నిజంగా ఎవరికోసమో వెదుకుతున్నట్లే వుంది."

"అవును మాస్టారూ! నేను నిజంగానే వెదుకుతున్నాను." ఆ మాట అనేసి నాలిక్కరుచుకున్నాను.

మాస్టారు నా వైపు ఆశ్చర్యంగా చూశారు.

"నా నాట్యాన్ని, పూర్తి కళాదృష్టితో చూసి మెచ్చుకునే రసహృదయుల కోసమే నా నిరీక్షణ మాస్టారూ!"

నా సమర్థన ఆయనకి నచ్చినట్లుగా నవ్వుతూ తల పంకించేరు.

"నువ్వు ప్రతి ప్రోగ్రాంలో చివరిగా ఆ అయిటమే చేస్తావని విన్నాను. అదన్నమాట నీ ఉద్దేశ్యం!"

కాదని చెప్పలేకపోయేను.

"వస్తానమ్మా!" ఆయన లేచి నిలబడ్డారు.

భాస్కరం గురించి అడక్కుండానే ఆయన వెళ్ళిపోతున్నారు. నా నిరీక్షణ ఫలిస్తుందో, లేదోనన్న ఆరాటం!

"మాస్టారూ, రేపొకసారి మా ఇంటికి రాకూడదూ!" నా అభ్యర్థన ఆయన త్రోసి పుచ్చలేకపోయేరు.

"రేపే ఊరెళ్ళి పోదామనుకుంటున్నాను. అయినా నీలాంటి శిష్యురాలి కోరికని కాదనలేను. వస్తానమ్మా!" అంటూ వెళ్ళిపోయేరు.

❊ ❊ ❊

ఆ రాత్రి నాకు నిద్ర పట్టనేలేదు.

కళాకారులు సున్నిత మనస్కులంటారు. రేపు భాస్కరం గురించి తెలుసుకోబోతున్నానంటే ఒకలాంటి ఉద్వేగానికి లోనవుతోంది

## ముందా

హీరోయిన్ శాంతిప్రియ ఏడం బుగ్గపై డైరెక్టర్.... కుడి బుగ్గపై నిర్మాత ముద్దెట్టుకుంటుంటే అప్పుడే అగ్గి లోనికి హీరో రాజాప్రసాద్ వచ్చి ఆశ్చర్యపోయి.

"అదేంటి సార్ హీరోయిన్‌ను ముద్దెట్టుకోవలసింది నేను కదా!" అని అడిగాడు అమాయకంగా.

"అలాగా నీవు తెర ముందు హీరోవైతే మేము తెర వెనుక అసలు హీరోలం"అన్నారు వారిరువురు ఏకకంఠంతో.

—డాక్టర్ వేసారపు మాధవయ్య

నా మనసు.

భాస్కరాన్ని నేను ప్రేమిస్తున్నానా? ఆరాధిస్తున్నానా?

లేకపోతే ఎందుకు నాకింత ఆరాటం?

ఒకరోజు అతను చేసిన అవహేళనే నన్నింత ఉచ్ఛస్థితికి తీసుకొచ్చిందని తెలియబరచాలనే అతిశయమా!

నాకు నేనే జవాబు చెప్పుకోలేని ప్రశ్నలు!

అప్పుడే టెన్త్ పాసయి ఎస్.ఎల్.సి.లోకి వచ్చిన తొలిరోజులవి! స్కూలుకి మేమే సీనియర్స్ అవడాన ఒకలాంటి గర్వం. సంతోషం మాలో మొలకెత్తేయి. సరిగ్గా అప్పుడే మా తెలుగు పండిట్ రంగనాథశాస్త్రి గారికి ట్రాన్స్‌ఫరయింది. పాతకాలం తెలుగు పంతులాయన! ఆయన పద్యం పాడితే కృష్ణరాయబారం డ్రామా వేసినంత గొడవగా వుండేది. ఛందస్సు చెబుతుంటే మందకొడిగా విశ్రమించుకొచ్చేది!

ఆయన్ని వదిలించుకోడానికి ఘనంగా పార్టీ ఇచ్చేం.

రంగనాథశాస్త్రి రిలీవయిన రెండు రోజులకి హెడ్మాస్టారు ఒక పాతికేళ్ళ యువకుణ్ణి తీసుకొని క్లాసులో కొచ్చేరు.

ఆరడుగుల ఏడంగుళాల పొడవు, ఎత్తుకు తగిన లావు, ఉంగరాల జుట్టు, మెరిసే కళ్ళు— ఎవరా అని ఆత్రుతగా చూస్తున్నాం.

"వీరి పేరు భాస్కరం! మీ క్రొత్త తెలుగు మాస్టారు!" హెడ్మాస్టారు పరిచయం విని ఆశ్చర్యపోయేం.

మేము మా మనసుల్లో చిత్రించుకున్న తెలుగు మాస్టారి ఆకారమే వేరు!

హీరోలా వున్న ఇతను రేపట్నుంచి పాగా చుట్టుకొని పద్యాలు పాడతాడా? పేంటు, బుష్ షర్ట్ వేసుకొన్న ఈయన ఛందస్సు చెబితే ఎలా వుంటుంది?

రాగిణి పైకే నవ్వేసింది.

భాస్కరం చురుగ్గా చూశాడామె వేపు.

రాగిణి చప్పున నోరు మూసేసింది.

దాదాపు వారం రోజుల్లో అతను మా అభిప్రాయాల్ని పూర్తిగా తుడిచి పెట్టేసేడు. శ్రావ్యమైన కంఠంతో, అనవసర, రాగాలేకుండా అతను పద్యాలు చదివే తీరు. అతను చదివేటప్పుడే దాని భావం మాకు అర్థమయ్యే విధానంగా ఉచ్చరించడం, మితిమీరిన శృంగారాన్ని సున్నితంగా విడమరచి చెప్పడం మా కందరికీ ఎంతగానో నచ్చేయి. స్కూలంతటికీ అతనంటే ఒక విధమైన క్రేజ్ ఏర్పడింది. అతను ఛందస్సు చెబుతుంటే పద్యాలు రాయాలనే ఆసక్తి కలిగేది! అతని క్లాసుకోసం ఎదురు చూడ్డం ప్రారంభించేం!

అమ్మాయిల్లో అతనిపట్ల క్రేజ్ పెరిగింది.

ముఖ్యంగా మా క్లాసు వాళ్ళు పదిహేను పదహారేళ్ళ ప్రాయం వాళ్ళు! వయసు వికసిస్తున్న వేళ!


అతనిపట్ల "ఇదీ" అని చెప్పలేని భావం మా అంతరాల్లో నాటుకోవడం ప్రారంభించింది. ఎవరికి వాళ్ళం అతని దృష్టిలో పడి మెప్పు పొందాలనే తాపత్రయం ప్రారంభమైంది!

అతనిది గ్రహించేవాడో, లేదో కూడా తెలీదు.

అందర్నీ మెచ్చుకున్నట్లుగా కనిపించేవాడు. అందర్నీ చిరునవ్వుతో పరామర్శించేవాడు.

మా క్లాసులో రాగిణి చదువులో చురుకయింది. మాటకారి! దానికితోడు అకర్షణీయంగా వుండేది. భాస్కరాన్ని ఆమె ఎక్కువగా ఆకట్టుకుంటున్నట్లుగా అనిపించేది!

నాకేదో బాధగా అనిపించేది.




EDITED, PRINTED AND PUBLISHED BY D. BHEEM REDDY FOR KAKATIYA PUBLICATIONS, 5–8–55/A, NAMPALLY STATION ROAD, HYDERABAD – 500 001. PHONE: 234181 AND PRINTED AT M/s CARD BOX COMPANY QUALITY OFFSET PRINTERS, HYDERABAD – 500 001. PHONE: 231718 VIJAYAWADA OFFICE: SUPER BAZAR STREET, VENKATESWARA PURAM, VIJAYAWADA – 520 010. MADRAS OFFICE: 182 NORTH USMAN ROAD, T.NAGAR, MADRAS – 600 017, PHONE: 447940.

సామాన్యమైన రూపం. సాధారణమైన తెలివి చొరవలేనితనం. విడియం నేనెలా అతన్ని ఆకర్షించగలను?

మా పోటీ పోటీగా వుండగానే అతను మరో మంచి ఉద్యోగం రావడంతో రిజైన్ చేసి వెళ్ళిపోడానికి నిర్ణయించుకున్నట్లు తెలిసింది.

మా అందరి గుండెల్లో బాంబు పేలినట్లయింది.

ఆరోజు పార్టీ జరుగుతోంది.

చివర్లో భారమైన గుండెలతో అందరం ఆటోగ్రాఫ్స్ తీసుకుంటున్నాం.

రాగిణి తన ఆటోగ్రాఫ్ తెచ్చి చూపించింది.

'పువ్వులాంటి అందం, కావిలాంటి తెలివి వున్న నీవు జీవితంలో అత్యంత ప్రతిభా వంతంగా వెలుగుతావని ఆంకాక్షిస్తూ భాస్కరం' అని వుంది.

నేను వెళ్ళి ఆటోగ్రాఫ్ పుస్తకం అందించేను.

అతనొకసారి నావేపు అదోలా చూసి పుస్తకం అందుకున్నాడు.

అతను ఆటోగ్రాఫ్ చేసిన పుస్తకాన్ని రాగిణి లాక్కుని చూసింది.

'ఎదుట మనిషిని ఆకర్షించాలంటే మనసుంటే చాలదు. ప్రతిభ వుండాలి -భాస్కరం'

రాగిణి నావేపు హేళనగా చూసినట్లయింది.

సిగ్గుతో, అవమానంతో, నాతల నేలకి వాలింది.

ఆ అవమానం లోంచి ఏదో కసి, అందులోంచి ఒక ధ్యేయం. పట్టుదల ఒకదాని వెనుక మరొకటి పుట్టుకొచ్చేయి.

ఎస్.ఎస్.ఎల్.సి. కాగానే నేను డాన్సు నేర్చుకుంటానని అనగానే మా కుటుంబ సభ్యులు మొదట ఆశ్చర్యపోయేరు.

ఆ తర్వాత నన్నింత గొప్పదానిగా తీర్చి దిద్దిన నాట్యాచార్యులు శ్రీకాంత శర్మగారు ఆశ్చర్య పోయేరు.

కాని వాళ్ళ అపనమ్మకాల్ని, ఆశ్చర్యాల్ని, నా పట్టుదలతో, కృషితో తుడిచిపెట్టి అసమాన ప్రతిభ సంపాదించేను.

ఎందుకు?

ఏదో ఒకనాడు, ఎప్పుడో ఒకరోజు అతను నా ప్రతిభని గుర్తించాలనే తపన నాలో మహా వృక్షమై పెరిగి పోయింది.

నాకింత పేరు ప్రఖ్యాతులొచ్చేయి. పత్రికల్లో, టి.వి.లో నా ఇంటర్వ్యూలొచ్చేయి. ఎన్నో బిరుదులు సంపాదించేను. అతని చెవి దాకా ఇవన్నీ పాకి వుండవా?

ఏదీ, ఒక ప్రశంసా పత్రమైనా అతనుండి అందుకోలేక పోయేనే? ఇప్పటికీ నాపట్ల వున్న అలక్ష్యం అతనికి పోలేదా?

ప్రతి ప్రోగ్రాంకి చివర 'నిరీక్షణ' డాన్సు ఎందుకు చేస్తున్నానో నాకు తెలుసు. ఆ డాన్సులో నేను చూపిస్తున్నది అభినయం నటన కాదు.

ఎన్ని సంవత్సరాల నిరంతర వెతుకులాట నాది!

❊ ❊ ❊

మాస్టరు గారిని చూడగానే సంతోషంగా ఎదురెళ్ళి తీసుకొచ్చి కూర్చోబెట్టేను.

ఆయన పాత సంగతులు చాలా చెబుతున్నారు.

నా మనసు భాస్కరం మీదనే లగ్నమయింది.

అవసరం లేకపోయినా పేరు పేరునా గుర్తుకురానివాళ్ళను కూడా గుర్తు తెచ్చుకొని అడుగుతున్నాను.

మాస్టారి జవాబుల్ని అనాసక్తంగా వింటున్నాను.

"సర్, భాస్కరం ఇప్పుడెక్కడున్నాడో తెలుసా?"

"ఎవరమ్మా?"

"భాస్కరం సార్, మా తెలుగు మాస్టారు. చాలాకొద్ది రోజులు మాత్రమే మనస్కూల్లో పనిచేసి వెళ్ళిపోయేరు" అన్నాను.

మాస్టారు గుర్తుతెచ్చుకోవడానికి ప్రయత్నిస్తున్నట్లుగా, పైకి చూసేరు.

నాలో ఉద్విగ్నత పెరుగుతోంది.

చాలారోజుల తర్వాత ఆయన గురించి తెలుసుకో బోతున్నాను.

"అతనామ్మా! నీకు తెలియదా?"

నేను అయోమయంగా చూశానాయనవేపు.

"మన స్కూలు నుండి వెళ్ళిన రెండేళ్ళకే అతను పోయేడటమ్మా. లుకేమియా!"

నా మనసు స్టేజిమీద నా నిరీక్షణ కథాకళి చేస్తోంది!

నా కాలిగజ్జెలు తెగి ఆకాశానికెగిరి ఆటంబాంబుల్లా పేల్తున్నాయి!

ఒక రోజు కాదు, రెండు రోజుల కాదు. ఎన్నో సంవత్సరాలు నేను చేసిన తపస్సు విఫలమయింది! నేనెందుకు నాట్యం నేర్చుకున్నాను?

మీకు ప్రేరణ ఎవరు?

వేల గొంతులు వెక్కిరిస్తున్నాయి.

❊ ❊ ❊

"నాన్నా!"

నా పిలుపుకి ఆయన తలెత్తి చూశారు.

"అతను... అతనెళ్ళిపోయాడా?"

"ఎవరమ్మా?"

"అదే వెస్ట్ జర్మనీ పెళ్ళికొడుకు. ఉంటే నాకిష్టమేనని చెప్పు!"

నాన్న నావేపు విస్మయంగాచూసి "ఎందుకిలా నిర్ణయించుకుంటున్నావు తల్లీ! అతను చెప్పిన కండిషన్ గుర్తుందిగా!"

"ఉంది నాన్నా! అతనికూడా చెప్పు. పొరబాటున నన్నెప్పుడయినా డాన్సు చెయ్యమంటే చెయ్యనని!"

"శోభా!" ఆవేదనగా పిలిచేరు నాన్న.

నేను నిర్లిప్తంగా నవ్వేను.

"అవున్నాన్నా! ఏ కళయినా ప్రేరణ ఉన్నంతకాలం రాణిస్తుంది. అది లేనాడు ఎండిపోయిన జీవనది అవుతుంది. నేనిక నాట్యం చేయలేను నాన్నా!" అన్నాను.

నా మాటల అంతరార్థం ఆయన కర్థమయిందో, లేదో తెలీదు.

మెల్లిగా తల పంకించేరు.

●

